మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట

# ఎర్రగుంట చెరువును శుద్ధి చేయాలి..

### కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభించాలి:మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 09 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని కురివిశెట్టి కాలనీలో గల ఎర్రగుంట చెరువును స్థానిక నాయకులతో కలిసి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఎర్రగుంట చెరువును కాలనీ వాసులకు కాస్త ఉపశమనం కలిగించేందుకు పని చేయాలని ఈనెల 13 తర్వాత తాత్కాలిక ప్రాతిపదికన శుద్ధిచేసి, అనంతరం, ఎర్రగుంట్ల చెరువును శుద్ధి చేయుటకు ప్రణాళికకు రూపొందించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శాంతన్న బుద్దారం సుధాకర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, జి. రఘు, పి. చిన్న, నక్కశ్రీను పాల్గొన్నారు.



ఎర్రగుంట చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

## భూ నష్ట పరిహారం విడుదలపై

# సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు



**వెల్దండ, మే 09 ప్రభాతవార్త:**కేఎల్‌ఐ డీ-82 కాల్వకు రైతులు తమ భూములను అందించి గత ఏడు సంవత్సరాల నుంచి నష్ట పరిహారం కోసం ఎదురు చూస్తున్న రైతులకు సంతోషకరమైన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్‌లు రైతులకు రూ.19.41 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వారు తెలిపారని వివరించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులను నష్టపరిహారం అందించాలని ఎన్నిసార్లు విన్నవించుకున్న వారు పెడచెవిన పెట్టారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే భూ నష్ట పరిహారం డబ్బులు అందించడం చాలా సంతోషకరమని, నియోజకవర్గ ప్రజల రైతుల పక్షాన వారికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## మాదాసి మాదారి

# కురువలకు సర్టిఫికెట్లు ఇప్పిస్తాం..

### కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీందర్‌రెడ్డి

**రాజాపూర్,మే 09 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు అందేలా కృషి చేస్తానని మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జడ్చర్ల నియోజకవర్గ



మాదాసి, మాదారి కురువలతో చల్లా వంశీచంద్‌రెడ్డి

పరిధిలోని రాజాపూర్ గ్రామంలోని షా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మాదాసి కురువ, మాదారి కురువల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదాసి కురువలకు సర్టిఫికెట్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం మాదాసి కురువ, మాదాసి కురుమ వ్యవస్థాపక అధ్యక్షులు దిబ్బనకంటి రంగన్న మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాల్లో సీరియల్ నంబర్ 30లో ఉన్నటువంటి మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా 70 ఏళ్లుగా గత ప్రభుత్వాలు మోసం చేస్తూ ఈ కులాన్ని భూస్థాపితం చేసేలా గత ప్రభుత్వాలు రెవెన్యూ అధికారులు కుట్రలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కుల సర్టిఫికెట్ల జారీ విషయంలో ఆర్డీఓ నుంచి తహసిల్దార్‌కు బదిలీ చేయాలని సూచించారు. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలైనా మాదాసి, మాదారి కురువలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అత్యంత వెనుకబాటుకు గురయ్యారని వారి హక్కులు అయినటువంటి కుల పత్రాలు జారీచేసి తమ కులానికి న్యాయం చేయాలని కోరారు. దీనికి స్పందించిన చల్లా వంశీచందర్‌రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీ న్యాయబద్ధమైన డిమాండ్ అయినటువంటి మాదాసి కురువ ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు వచ్చేలా కృషి చేస్తానని ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తానని మాదాసి, మాదారి కురువలకు న్యాయం చేస్తానని సభాముఖంగా తెలియజేశారు.

# టెన్షన్ టెన్షన్..!





- అంతిమదశకు చేరిన అభ్యర్థుల పోరు..!!
- ప్రచారాలు ఉధృతం..ఆర్భాటాలతో ఆఖరిపోరు..
- రేపటితో ముగియనున్న ప్రచారాలు..
- ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు నానా తంటాలు..

**భూత్పూర్,మే 9,ప్రభాతవార్త :** అభ్యర్థుల ప్రచార పోరు అంతిమదశకు చేరుకుంది.ఆయా పార్టీలు,అభ్యర్థులు చివరి యత్నంగా ప్రచారాల్ని ఉధృతం చేస్తున్నారు.రకరకాల ఆర్భాటాలతో ఆఖరి పోరుకు సన్నద్ధమౌతున్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలకు శనివారం సాయంత్రానికి తెరపడనుండడంతో చివరి ప్రయత్నంగా అలుపెరగని ప్రచారాలు చేస్తున్నారు.ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు.ఈ దశలో ఒకరిపై ఇంకొరు,ఒక పార్టీపై మరొక పార్టీ దుమెత్తి పోసుకుంటున్నారు.మండుటెండల్ని సైతం లెక్కచేయకుండా ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఎన్నికల ప్రచారాల వాడీ వేడీ జరుగుతోంది.ఈ ఎన్నికలు స్థానికంగా అంతగా ప్రభావం చూపకపోయినప్పటికి ఎన్నికల్లో తమ ప్రాభవాన్ని చాటుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి.దేశరాజకీయాల్ని శాసించే ఈ ఎన్నికలు ఆయా జాతీయ పార్టీలకు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయనే చెప్పాలి.దేశాన్ని పాలించే అధిపతి ప్రధాని ఎన్నిక కోసం జరిగే ఈ పార్లమెంట్ ఎన్నికలు ప్రాంతీయాలకంటే జాతీయస్థాయిలో ప్రముఖ పాత్రను పోషిస్తాయన్నదీ అక్షరసత్యం.రెండుమార్లు దేశంలో అధికార సత్తా చాటిన భారతీయ జనతా పార్టీ(బీజేపీ)మూడో సారి అధికారాన్ని చేజిక్కించుకుని హాట్రిక్ కోట్టాలని తాపత్రయంగా విశ్వప్రయత్నాలు చేస్తుండగా, ఈ సారైన రాష్ట్రాల్లో ఎక్కువ ఎంపీ స్థానాలు కైవసం చేసుకుని ఢిల్లీ పీఠాన్ని అధిరోహించాలనే కొండంత ఆశతో కాంగ్రెస్ ప్రచారాల్ని కొనసాగిస్తోంది.ఇక తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు నీళ్లు,నిధులు,ఉద్యోగాల పేరిట కొట్లాడి,ప్రాణాల్ని తెగించి ప్రత్యేక తెలంగాణను సాధించి తెలంగాణ కోసమే ఏర్పడిన ఉద్యమ పార్టీ బీఆర్‌ఎస్ కూడా ఎక్కువ ఎంపీ స్థానాలు గెలిచి తెలంగాణ వాణిని పార్లమెంట్‌లో వినిపించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోం దని చెప్పకతప్పదు.పార్లమెంట్ ఎన్నికలు మరో రెండ్రోజులలో జరుగనున్న నేపథ్యంలో ఆయా పార్టీల అభ్యర్థుల ప్రచార జోరును పెంచారు.ప్రచారానికి మరో వారం రోజులే గడువుండడంతో మండుటెండల్ని సైతం లెక్కచేయకుండా అభ్యర్థులు పోటీపడుతూ ప్రచారాలు సాగిస్తూ ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునే యత్నాలు చేస్తున్నారు.మైకుల హోరు, ప్రసంగాల తీరుతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారనే చెప్పాలి.మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి దేవరకద్ర నియోజక వర్గంలో భూత్పూర్ మండలం కీలకమని చెబుతారు.నియోజక వర్గంలో భూత్పూర్ ఓటర్ల తీర్పే అభ్యర్థి గెలుపును నిర్ధారిస్తుందని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన జీఎంఆర్ కొద్ది మెజార్టీతో గెలిచి గట్టెక్కారు.రెండుసార్లు బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జీఎంఆర్ చేతిలో పరాజయం పాలయ్యారు.ఇక పార్లమెంట్ విషయానికొస్తే ఎంపి స్థానానికి ప్రముఖంగా త్రిముఖ పోటీ ఉంది.కాంగ్రెస్ నుంచి సీడబ్లుసీ ప్రత్యేక ఆహ్వానితులు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి,బీజేపీ నుంచి మాజీ మంత్రి,పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ,బీఆర్‌ఎస్ పార్టీ నుంచి సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి ప్రధానంగా పోటీ పడుతున్నారు.ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారంలో ఒకరిని మించి మరోకరు దూసుకుపోతున్నారు.రాముడి పేరుతో బీజేపీ,గ్యారంటీల పేరుతో కాంగ్రెస్,సంక్షేమ పథకాల పేరిట బీఆర్‌ఎస్ ప్రధానంగా ప్రచారాస్త్రాలుగా వినియోగిస్తూ ముందుకు సాగుతున్నారు.ఎన్నికల వేళ ఆత్మీయ సమ్మేళనాల పేరిట జనాన్ని కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.పార్టీ కోసం ఆహర్నిశలు శ్రమించే నాయకులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పి నాయకులు,కార్యకర్తల్ని ప్రేరేపిస్తూ ఆయా పార్టీల నాయకులు,అభ్యర్థులు తమ గెలుపుకోసం వారిని తమ వైపు తిప్పుకుంటు న్నారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్త మౌతోంది.ఇక ప్రచారాల విషయానికోస్తే రాష్ట్రంలో అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీ చంద్‌రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షుడు జీఎంఆర్‌తో కలిసి పార్లమెంట్ నియోజక వర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.ఇక బీజేపీ అభ్యర్థి,మాజీ మంత్రి డీకే అరుణ స్థానిక నేతలతో కలిసి ప్రచారాన్ని సాగిస్తున్నారు.బీఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థిగా బరిలో ఉన్న సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాత్రం మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు,స్థానిక నేతలతో కలిసి సభలు,సమావేశాలేర్పాటు చేసి ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.ఏదేమైనా పాలమూరు పార్లమెంట్ ఎంపి బరిలో ముగ్గురిలో గెలుపెవరన్నది చెప్పడం అసాధ్యమనే చెప్పాలి.ఎవరు గెలిచినా స్వల్పపాటి మెజార్టీతోనే గెలుస్తారని పలువురు రాజకీయ పరిశీలకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.మరో మూడ్రోజుల్లో అభ్యర్థులు,పార్టీల భవితవ్యం తేల్చే ఈ ఎన్నికల్లో గెలుపెవరిదన్నదీ ఓటరు దేవుళ్లు తేల్చాల్సిందే..

# పింఛన్ పాట్లు..!

### మండుటెండలో పడిగాపులు
### రోజుల తరబడి ఎదురుచూపులు
### తాగునీరు లేక ఇక్కట్లు

**బిజినేపల్లి,మే 09 ప్రభాతవార్త :** గంగారం గ్రామంలో పింఛన్ లబ్దిదారులకు టెన్షన్ పెడుతూ రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తుంది. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా తయారైంది లబ్దిదారుల పరిస్థితి. గురువారం పింఛన్ అందించే బయోమెట్రిక్ మిషన్ సిగ్నల్ అందకపోవడంతో చెల్లింపుదారులు వెళ్లిపోయారు. దీంతో దాదాపు 200ల మంది లబ్దిదారులు మధ్యాహ్నం దాకా ఎండలోనే పడిగాపులు పడాల్సి వచ్చింది. ఇటీవల కాలంలో పింఛన్ చెల్లింపులకు సంబంధించిన సంస్థ ఉద్యోగులను మార్పు చేయడంతో, చెల్లింపుల్లో జాప్యం ఏర్పడి వికలాంగులు, వృద్ధులు, వితంతువులను తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. పింఛన్ చెల్లింపులకు సంబంధించి పోస్టల్ ఉద్యోగిని మార్చడంతో సంబంధిత ఉద్యోగి చెల్లించాల్సిన బయోమెట్రిక్ మిషన్ ఇంటర్నెట్ సౌకర్యం సిగ్నల్ సక్రమంగా లేకపోవడంతో మూడు రోజులుగా ఇబ్బందులు తలెత్తాయి. దీంతో గంగారంతో పాటు పరిసర ఏడు గిరిజన తండాలకు సంబంధించిన లబ్దిదారులకు తలనొప్పిగా మారింది. మారుమూల తండాల నుండి గిరిజన వృద్ధులు, వితంతువులు,



పడిగాపులు కాస్తున్న వృద్ధులు, లబ్దిదారులు

వికలాంగులు గంగారం గ్రామ పంచాయతీ వద్దకు వచ్చి పింఛన్ చెల్లింపులో జాప్యం ఏర్పడడంతో తమ అవస్థలు వర్ణణాతీతం అని వాపోతున్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద చిన్నపాటి టెంట్ మాత్రమే ఏర్పాటు చేసి త్రాగునీరు ఏర్పాటు చేయకుండా సంబంధిత అధికారులు చేతులు దులుపుకున్నారని బాధితులు వాపోయారు. నిత్యం కాళ్లీడ్చుకుంటూ తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అని పింఛన్‌కు సంబంధించి బ్యాంకు ఖాతా ద్వారా నేరుగా తమ బ్యాంక్ అకౌంట్లో జమచేసే విధంగా చూడాలని లబ్దిదారులు కోరారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి తమ అవస్థలను తీర్చాలని లబ్దిదారులు వేడుకుంటున్నారు.





గ్రామ పంచాయతీ ముందు పడిగాపులు కాస్తున్న వృద్ధులు, లబ్దిదారులు

# పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయండి..

### పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి
### మహబూబ్‌నగర్ జిల్లా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ జి. రవినాయక్
### ఏడు నియోజకవర్గాల అధికారులతో విజిలెన్స్ సమావేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 09 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంకు ఈనెల 13న జరగనున్న పోలింగ్ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి వెబెక్స్ ద్వారా ఈనెల 13న జరగనున్న పోలింగ్ సందర్భంగా ఏర్పాట్లపై ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఏఆర్‌ఓలు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపిడిఓలు, తహసిల్దార్‌లతో సమీక్షించారు. పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలలో ఎటువంటి గ్యాప్ లేకుండా చూడాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం భవనంలో డోర్లు, కిటికీలు, కుర్చీలు, పోలింగ్ కేంద్రం బయట టెంట్, టాయిలెట్‌లు, రన్నింగ్ వాటర్, త్రాగునీరు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఫర్నీచర్ వర్కింగ్ కండిషన్‌లో ఉండాలని అన్నారు. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నందున ఎన్నికల కమిషన్



మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

ఆదేశాల ప్రకారం టెంట్, త్రాగునీరు సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో లైటింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని అన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రంలో గ్యాప్‌లు ఉంటే తహసిల్దార్, ఏఆర్‌ఓలకు రిపోర్టు చేయాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో నూరుశాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నట్లు, పోలింగ్ కేంద్రంలో కెమెరాలు సరైన విధంగా ఏర్పాటు చేసేలా సెక్టార్ అధికారులు బాధ్యత చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మెడికల్ ఆఫీసర్, పారా మెడికల్ సిబ్బందితో ఫస్ట్ ఎయిడ్‌కు మందులు, ఓఆర్‌ఎస్ పాకెట్లు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో 5 మోడల్ పోలింగ్ కేంద్రాలు, మహిళలు నిర్వహించే 5 పోలింగ్ కేంద్రాలు, పిడబ్ల్యుడి నిర్వహించే పోలింగ్ కేంద్రం ఒకటి, యువత నిర్వహించే పోలింగ్ కేంద్రం ఒకటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి, పోలీస్, వెబ్‌కాస్టింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలని సంబంధిత నోడల్ అధికారిని ఆదేశించారు. సాక్ష్యం ఆప్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి వృద్ధులకు, దివ్యాంగ ఓటర్లకు వీల్‌ఛైర్‌లు, సహాయకులు, రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని సంక్షేమశాఖ అధికారిణిని ఆదేశించారు. ఓటరు జాబితా మార్క్‌డ్, వర్కింగ్ కాపీలు సిద్ధంగా ఉంచాలని అన్నారు. డిఆర్‌సి కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని, డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాల్లో జనరేటర్, వాటర్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్‌కు ముందురోజు సాయుధ ఎస్కార్ట్‌తో ఈవిఎం, పోలింగ్ మెటీరియల్ తరలించాలని, పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్‌కు తరలించి అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పాలమూరు యూనివర్సిటీ కౌంటింగ్ కేంద్రానికి జిపిఎస్ అమర్చిన వాహనాలతో సాయుధ బందోబస్తుతో తరలించాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘనలు లేకుండా చూడాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అగ్నిమాపక వాహనాలు, కౌంటింగ్ కేంద్రాల్లో కూడా సిద్ధంగా ఉంచాలని అగ్ని మాపక శాఖ అధికారిణి ఆదేశించారు. సమావేశంలో ఏఆర్‌ఓలు, నోడల్ అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై వివరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఆర్‌ఓ కెవివి రవిమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 09 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు తాము చేస్తున్న బహిరంగ సభలు, ఎస్ఎంఎస్ ప్రచారాలను ఎన్నికల నిబంధనల ప్రకారం 48 గంటల వ్యవధిలో ఎలాంటి అభ్యంతరకరమైన, రాజకీయ పరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్‌లపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్‌కు ముందు 48 గంటల సైలెన్స్ పీరియడ్‌లో ఎవరు కూడా



నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

రాజకీయ పరమైన ఎస్ఎంఎస్‌లు, బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపకూడదని కలెక్టర్ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే బల్క్ ఎస్ఎంఎస్‌లను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో నిషేధిత ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఎవరైన అభ్యంతరమైన ఎస్ఎంఎస్‌లు, రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపినట్లైతే విచారణ నిర్వహించి భారత శిక్ష స్మృతి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ఎన్నికల ప్రవర్తన నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు/ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎస్ఎంఎస్‌లను పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఉదయ్‌కుమార్ స్పష్టం చేశారు.

# ఆరు గ్యారంటీలతో ప్రజలను ఆగం చేసింది కాంగ్రెస్..

### పార్లమెంట్ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలి: మాజీ ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డి

**రాజాపూర్,మే 09 ప్రభాతవార్త :** ఆరు గ్యారంటీలతో ప్రజలను ఆగం చేసింది కాంగ్రెస్ పార్టీ, ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలోని గురువారం ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలు ఆగం చేసిందని ఆ పార్టీకి ఓటు వేసిన పాపానికి సరైన సమయానికి రాని రైతుబంధు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, విద్యుత్, త్రాగునీరు, ఇన్ని కోల్పోవాల్సిన పరిస్థితి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలలో ఉచిత విద్యుత్ అమలు చేయలేదు రుణమాఫీ చేయలేదు, ఐదువందల రూపాయల గ్యాస్ సిలిండర్ ఎక్కడ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు రెండు వేల ఐదు వందల రూపాయలు ఎక్కడ, కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలు తులం బంగారం ఎక్కడ అని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. పది సంవత్సరాల బిఆర్‌ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను గుండెల్లో పెట్టుకుని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సరైన -మిగతా3లో..

## కాంగ్రెస్‌కు బిగ్‌షాక్..!

**ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 09 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ గ్యారంటీల పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించారని ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నవాబ్‌పేట మండలంలోని మల్లారెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురువారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.



కాంగ్రెస్ నమ్మించి ప్రజలను మోసం చేసిందని ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని తీవ్ర మనస్థాపంతో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు శ్రీరామరక్ష అని నేడు మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన పడమటి నరసింహులు, కల్మకల్లా విష్ణు, కల్మకల్లా నారాయణ, డి. రామచంద్రయ్య, పడమటి సుధాకర్, రామచంద్రయ్య, ఆంజనేయులుతో పాటు పలువురు టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

**బిఆర్ఎస్‌కు షాక్ కాంగ్రెస్ పార్టీలో చేరిన**

## బాలానగర్ బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు

**బాలానగర్,మే 09 ప్రభాతవార్త :** గత తొమ్మిది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిందని, ఇప్పుడు బిజెపి అధికారంలోకి వస్తే 4శాతం రిజర్వేషన్ తీసివేస్తాం అంటుంది. అందుకే తాము కాంగ్రెస్ పార్టీలో చేరి, పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద ర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ మేరకు గురువారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సమక్షంలో గౌస్‌భాయ్, హబీబ్‌భాయ్,బిఆర్ఎస్‌పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు జమీరుల్లా, హకీమ్, సమద్‌భాయ్,వహీద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఓబిసి జిల్లా ఛైర్మన్, జాయినింగ్ కమిటీ సభ్యులు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, కెఎస్ఆర్ వెంకట్‌రెడ్డి, దత్తాత్రేయ, పుట్ట మహేష్, రఫీక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ కాంపెయిన్‌గా మండ్ల శివకుమార్

**రేవల్లి మే 9 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా రేవల్లి మండలం పరిధిలోని శానాయిపల్లి గ్రామానికి చెందిన మాండ్ల శివకుమార్ ని యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ అలాగే తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి నియమించడం జరిగింది.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ బిజెపి,బిఆర్ఎస్ చేసినటువంటి ఆగడాలను అంతా ఇంతా కాదన్నారు గత ప్రభుత్వం టిఆర్ఎస్ సామాన్య ప్రజలకు ఎవరికి కూడా సరైనటువంటి న్యాయం చేయడంతో విఫలం అయిందని అన్నారు దేవుడి పేరు చెప్పి ఓట్లు అడగడం బిజెపికి అలవాటైందన్నారు అలాగే బిఆర్ఎస్ పార్టీ వాళ్లు తెలంగాణ తెచ్చింది మేమే అని మరో కొత్త నినాదానీ తెర పైకి తీసుకొస్తూ ప్రజల్ని మభ్యపెడుతుందన్నారు అదేవిధంగా నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్ప చెప్పినందుకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలకు అందరికి కూడా ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.



## బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య సమక్షంలో చేరిక**

**కెటిదొడ్డి, మే 09 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల నియోజకవర్గం జడ్పీ ఛైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని గువ్వలదిన్నె గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు కారంపొడి తిమ్మప్ప, బిఆర్ఎస్ పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈశ్వరప్ప, జంబయ్య, మాశప్ప, కోళ్ల చిన్న నర్సింహులు, బెల్లం నర్సింహులు తదితరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో గువ్వలదిన్నె గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధన్‌గౌడ్, తిరుమల్‌రెడ్డి, వీరన్నగౌడ్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ యువ నాయకుడు పులిజ్వాల చంద్రకాంత్...



**ఊర్కొండ, మే 09 ప్రభాతవార్త:**తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులు, బీఆర్ఎస్ యువ నాయకులు పులిజ్వాల చంద్రకాం త్ గురువారం కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, యూత్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన పులిజ్వాల చంద్రకాంత్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పులిజ్వాల చంద్రకాంత్ మాట్లాడు తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానన్నారు. పులిజ్వాల చంద్రకాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఊర్కొండ మండల బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మరికొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నికిల్‌రెడ్డి, మండల అధ్యక్షులు వెంకటయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌నాయక్, జిల్లా అధికార ప్రతినిధి వీరస్వామి, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సమీ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపినాయక్ తదితరులు ఉన్నారు.

## బిజెపిలో చేరిన వివిధ పార్టీ నాయకులు

**తెల్కపల్లి,మే 09 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని యోగా భవనంలో గురువారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిధిలోని దాసుపల్లి, గోలగుండం, బొప్పల్లి గ్రామాలకు చెందిన పారిశ్రామికవేత్త విజయభాస్కర్‌రెడ్డి, సురేష్, శివ, శ్రీను, అంజన్‌రావులను రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్‌చారి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొత్తపల్లి రవికుమార్‌రెడ్డి, మండల కో ఆర్డినేటర్ బాబుసాగర్, మండల ప్రధాన కార్యదర్శి గుండూరు రాము,చిన్నారెడ్డి, అనిల్‌రావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షేమ పతకాలకు కాంగ్రెస్ శ్రీరామరక్ష:మాదిరెడ్డి జలంధర్ రెడ్డి

**ఆత్మకూరు మే 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్షగా నిలుస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి అన్నారు గురువారం రోజే ఆయన ఆత్మకూరులోని మాజీ ఎంపీపీ స్వగృహంలో ఆత్మకూరు పట్టణానికి చెందిన బిజెపి నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ వర్కటం రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు జలంధర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నేరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంతో పోరాటంలో నెలకొల్పిన అమలు చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన అన్నారు దేశవ్యాప్తంగా పేదల బతుకులు మార్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆయన విజ్ఞప్తి చేశారు దేశంలోని బిజెపి ప్రభుత్వం కేవలం కార్పొరేటర్ రంగాలకు మాత్రమే సకల సౌకర్యాలు కల్పిస్తూ పేదల బ్రతుకులను చిన్నాభిన్నం చేస్తుందని అంతేకాకుండా మతవిద్వేశాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు బిజెపి విశ్వ ప్రయత్నాలు చేస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో ఆరోపించారు.



బిజెపి నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానిస్తున్న జలంధర్ రెడ్డి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజు మఖ్తల్ నియోజకవర్గ కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని మఖ్తల్‌లో జరిగే జన జాతర సభకు ఉమ్మడి ఆత్మకూరు మండలం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా బిజెపిలో చేరిన సోషల్ మీడియా కన్వీనర్ రాఘవేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేందర్ రెడ్డి మనివర్ధన్ రెడ్డి రఘు యాదవ్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలకి సొంత భవనం కేటాయించండి

**అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**

**వనపర్తి ప్రతినిధి మే 9 ప్రభాతవార్త :** మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల సందర్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక.విద్యార్థినీల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు గురువారం పెద్దగూడెం రోడ్ లోని డబల్ బెడ్ రూమ్ పక్కన ఒక కోళ్ల షెడ్డులో ఏర్పాటుచేసిన వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను పరిశీలించి అవాక్కైనా నాయకులు వెంటనే అక్కడి నుండి తరలించి వనపర్తిలోని అనుకూలంగా భవనంలోకి తరలించాలని,గత ప్రభుత్వం వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలకు కేటాయించిన స్థలంలో వెంటనే నిర్మాణం చేయాలని,ప్రభుత్వం మారడంతో డబ్బులు వెనక్కి వెళ్లాయని తెలిసిందని,వాటిని వెంటనే ఎమ్మెల్యే ,జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వెనక్కి తెప్పించి,టెండర్లు పూర్తి,చేసి భవనం కట్టించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్,సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ,రమేష్,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు,టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్,నాయకులు శివకుమార్ ,విష్ణు,చంద్రశేఖర్,చిన్న కురుమయ్య,జయంతి,శాంతి తదితరులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం ఏర్పడిన వ్యవసాయ శాఖ కళాశాలను తత్కాలికంగా భవనం దొరకక కోళ్ల షెడ్డులో నిర్మించారని,దానికి రెండు లక్షల కిరాయి చెల్లిస్తున్నారని అదే కిరాయి పెడితే వనపర్తిలో కొత్త భవనాలు లభిస్తాయని,వనపర్తి లోని పలు భవనాలు అద్దెకు ఉన్నాయని కొత్త బిల్డింగు కట్టే వరకు విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని,వనపర్తిలో గత ప్రభుత్వంలో విడుదలైన నిధులను మళ్లీ తీసుకురావాలని ఎమ్మెల్యే కలెక్టర్ కోరడం జరుగుతుంది,నిదులు రాకపోయినా,ఈ పనులు ఆగిపోయినా తక్షణమే అఖిలపక్ష ఐక్యవేదిక పోరాటం చేస్తుందని,విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఐక్యవేదిక సిపిఐ ప్రజా సంఘాల మద్దతుగా ఉంటాయని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.అవసరమైతే ప్రిన్సిపల్ సెక్రటరీ ,వ్యవసాయ శాఖ మంత్రులను కూడా ఐక్యవేదిక సంప్రదిస్తుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.



వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలకి సందర్శించిన అఖిలపక్షం ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

# సంపత్ కుమార్ సమక్షంలో భారీ చేరికలు..

**బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ లో చేరిన పలువురు**

**అలంపూర్ మే 9 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొర్విపాడు నాగేశ్వర్ రెడ్డి,వారి అనుచర వర్గం అయిన రాముడు,మద్దిలేటి,సోమన్న,బుడ్డన్నతో పాటు దాదాపు మహిళలు,60 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.అదేవిధంగా బూడిదపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రిటైర్డ్ విఆర్ఏ రాముడు, జయ రాముడుతో పాటు 50 మంది వాళ్ల అనుచరులు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెపుతూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం శాంతినగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ సమక్షంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం సంపత్ కుమార్ మాట్లాడుతూ పదేల్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎంతో విసుగు చెందరన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ఇవాళ ప్రజలు పార్టీలోకి ముందుకు వస్తున్నారని తెలిపారు. కుల ,మత ప్రాంత బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలను కలుపుకునిపోయే నిజాయితీ గల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సిరాజ్,జగన్మోహన్ నాయుడు,రమేష్,భాస్కర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానిస్తున్న సంపత్‌కుమార్

# ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందాం..

**ఆత్మకూరు మే 9 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా కొనసాగుతున్నటువంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందామని తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ విజ్ఞప్తి చేశారు గురువారం రోజు ఆత్మకూరు మండలంలోని గుంటిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రతిరోజు 600 కనీస వేతనం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో కనీస సౌకర్యాలైన మంచినీరు ప్రాథమిక చికిత్స కోసం ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు గత ఆరు నెలలుగా ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విశ్వ ప్రయాత్నాలు చేస్తుందని ఈ విషయంపై ఉపాధి హామీ కూలీలందరూ ఏకమై పోరాటీలకు సన్నద్ధం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



గుంటుపల్లి గ్రామంలో ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రసాద్

# విద్యాశాఖ కమిషనర్‌ను తొలగించాలి..!

**టిఎస్‌యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ**

**వనపర్తి ప్రతినిధి మే 9 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉపాధ్యాయ పదోన్నతుల సంక్షోభానికి కారణమైన విద్యాశాఖ కమిషనర్ దేవసేనను వెంటనే తొలగించాలని టిఎస్‌యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు గురువారం జిల్లా అధ్యక్షుడు ఎస్.రవిప్రసాద్ గౌడ్,ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య ఒక ప్రకటన విడుదల చేశారు ఏప్రిల్ 8న ఎన్ సి టి ఈ నుండి వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా రహస్యంగా ఉంచి ఉపాధ్యాయులందరిని మానసిక ఆందోళనకు గురి చేయడంతో పాటు దరఖాస్తు చేయడం ద్వారా లక్షల రూపాయలు వృధా చేయించారని వారు ఆరోపించారు.ఎన్నికలు ముగిసేలోగా ఎన్‌సిటిఈ నుండి మరి కొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.భాషా పండితులకు సంబంధించి కోర్టు మధ్యంతర ఉత్తర్వులను అమలు చేస్తూ వారికి టిఈఎఫ్ నుండి మినహాయింపు ఇవ్వాలని,2010 కి ముందు నియామకం అయిన ఎస్ జి టి లకు టెట్ నుండి మినహాయిస్తూ బదిలిల,పదోన్నతుల షడ్యూలు విడుదల చేయాలని కోరారు. సెప్టెంబర్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులను ఎన్నికలు ముగిసిన వెంటనే రిలీవ్ చేయాలని,విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో విద్యా వాలంటీర్ల నియామకం చేసి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని,పాఠశాలలో సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలని డిమాండ్ చేశారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఎస్.రవిప్రసాద్ గౌడ్

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ ఫైనాన్స్**

**తెల్కపల్లి, మే 09 ప్రభాతవార్త :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాల వద్ద తాము పండించిన వరి ధాన్యాన్ని విక్రయించాలని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ ఫైనాన్స్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాయిచ్చర్ మీటర్‌తో తేమ శాతాన్ని పరిశీలించారు. 14 శాతం తేమ ఉంటేనే వడ్లు కొనుగోలు చేయాలని సూచించారు. వడ్లు మొది ఏ గ్రేడు క్వింటాలుకు రూ. 2203, సాధారణ గ్రేడ్ రూ. 2183 ఒక క్వింటాలుకు ధర ఉంటుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు భూమి పట్టా పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్ పుస్తకం, ఏఈఓ ధృవీకరణ పత్రంవంటివి తీసకుని రావాలని సూచించారు. వీటిద్వారా ట్యాబ్‌లో నమోదు చేయబడుతుంది. నేరుగా రైతు బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుంది అందరు రైతులు సకాలంలో అమ్మటానికి ఐకెపి కేంద్రాలు పెద్దూరు, గట్టునెల్లికుదురు, గట్టు రాయిపాకుల, గౌతంపల్లి, తెల్కపల్లి టు కారువంగ, నడిగడ్డ ఏడు సెంటర్లు ఐకెపి ద్వారా నిర్వహిస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్, ఫైనాన్స్‌తో పాటు ఎపిఎం నిరంజన్, ఏఈఓ రాధిక, కమిటి సభ్యులు స్వాతి, సిసిలు నరసింహా, సుకునయ్య, విఓఎలు ఫరహత్‌బేగం, మహేశ్వరి, ఆంజనేయులు, భార్గవి, రైతులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్



## ఓటో హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాలి...



**ఇటిక్యాల మే 9 ప్రభాతవార్త :** మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాలను ఎన్నుకోవాలని డిపిఎం రూతమ్మ,ఏపీఎం కురుమన్న గ్రామ ప్రజలకు వివరించారు.గరువారం మండల ప్రజలను నక్కలపల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతుండగా ఓటు కు ఉన్న ప్రాధాన్యతపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సి.సి ఈదన్న ,వివోఏ శివశంకర్ ,గ్రామ సంఘం సభ్యులు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..

**ఉదారత చాటిన నాయకులు**




వస్తువులను అందజేస్తున్న నాయకులు

**అలంపూర్ మే 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంచుపాడు గ్రామానికి చెందిన సలీంతారా బేగం ఇల్లు గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయింది.ఈఘటనలో ఇంట్లో ఉన్న వస్తువులు కాలిపోయాయి.విషయం తెలుసుకున్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ స్థానిక నాయకులకు కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు.దీంతో నాయకులు ఆకుటుంబాన్ని పరామర్శించారు.నిత్యావసర సరుకులైన బియ్యం,కందిపప్పు ఆయిల్ ప్యాకెట్లతోపాటు రూ.2000 నగదును ఆ కుటుంబానికి అందజేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లాఉపాధ్యక్షులు రామయ్యచారి,శ్రీనివాస్‌గౌడ్, శాలు, ఉపేంద్ర గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, సాయి, ప్రకాశ్ ఆచారి, గోకారి, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న పోలింగ్ సందర్భంగా కార్మికులందరికి వేతనంతో కూడిన సెలవు

**గద్వాల ప్రతినిధి మే 9 ప్రభాతవార్త :** ఈనెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా కార్మికులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలువు దినంగా ప్రకటించిందని జిల్లా కార్మిక శాఖ అధికారి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 13న సోమవారం వివిధ సంస్థలు,దుకాణాలు, కర్మాగారాలు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులందరికి వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారని,కార్మికులు అందరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు



**చిన్నచింతకుంట,మే 09 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంత పల్లె ప్రజల ఆరాధ్య దైవం, తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి ప్రతి రూపముగా పిలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు నిర్వహించారు. ప్రతిరోజు స్వామివారిని దర్శించుకున్న అనంతరం కానుకల రూపేణా స్వామివారి హుండీలో వేసిన నగదును గురువారం ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ సమక్షంలో లెక్కించగా రూ. 7,42,073 హుండీ ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పలు సేవా సమితి సభ్యులు, భక్తులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## జన జాతర సభను విజయవంతం చేయండి

● ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్,మే09 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన జాతర సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు జరగబోయే కాంగ్రెస్ పార్టీ జన జాతర సభను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నాగరాజుగౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం



అంతర్జాతీయ మొక్కల ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**బిజినేపల్లి,మే 09 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం ఎంతో కీలకమని సమగ్ర సస్యరకణ కేంద్రం నిర్వాహకులు ఆర్. సునిత అన్నారు. ఖానాపూర్ గ్రామంలో అంతర్జాతీయ మొక్కల ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఆర్. సునిత మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడంలో మొక్కల కీలక పాత్ర పోషిస్తాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. జీవ వైవిద్యాన్ని రక్షించుకున్నప్పుడే మానవ మనుగడ సాధ్యమవుతుందని చెప్పారు. జీవ నియంత్రణ పద్ధతులు పాటించాలని, పురుగు మందులు లేని వ్యవసాయ విధానాలను అవలంబించి భూ సంరక్షణ చ్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త రాజశేఖర్,రవిశంకర్, సుధా, రాధా, రైతులు ఆంజనేయులు, విజయభాస్కర్‌రెడ్డి, లచ్చగౌడ్, వెంకట్‌రెడ్డి, సుధాకర్, మల్లికార్జున్, చంద్రయ్య పాల్గొన్నారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోయిల్‌కొండ,మే 09 ప్రభాతవార్త:** రైతులంతా వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం విఓఎలు రాజు, చెన్నయ్యలు సూచించారు. గురువారం వారు ఇబ్రహీంనగర్ గ్రామంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని తూకం చేసిన వడ్లను లారీల ద్వారా పంపించారు. రైతు ఖాతాల్లో రెండు రోజుల్లోనే డబ్బులు పడుతున్నాయి అన్నారు. వరి కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులకు సమన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నర్సింలు, రైతులు వడన్న, గోపాల్, రమేష్, పాండు, రామచంద్రయ్య, అశోక్, వెంకట్‌రాములు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి టిఆర్ఎస్ పార్టీకే సాధ్యం

● మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి



**కోయిల్‌కొండ,మే 09 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కేవలం టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మండలంలో విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి.కృష్ణ, ఖాజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, మే09 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఈదమ్మ బండతాండకు చెందిన నేనావత్ హుమ్లీ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ జయప్రకాష్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబానికి అందించారు. మృతురాలి కుటుంబానికి అండగా నిలుస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లాలునాయక్, కొమ్ము వెంకటేష్, ఆంజనేయులు ఉన్నారు.

## గద్వాల జడ్పీ ఛైర్‌పర్సన్‌కు ఘన సన్మానం



**మక్తల్,మే 09 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గానికి విచ్చేసిన గద్వాల జడ్పీ ఛైర్‌పర్సన్ సరితకు ఘనంగా స్వాగతం పలికి ఆమెను ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో మక్తల్ మార్కెట్ యార్డు ఛైర్మన్‌జి. రవికుమార్ యాదవ్, కురువ కృష్ణ, నాగరాజు, యాంకి వెంకటన్న, యాదవ సోదరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీగా మారిన మర్రి

**బిజినేపల్లి,మే 09 ప్రభాతవార్త:** కూటికోసం కోటి విద్యలు అన్నారు. ఓటు కోసం కోటి పాట్లు పడుతూ కనిపిస్తున్నారు నేతలు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించేందుకు మండలంలోని నక్కల చెరువు తండాలో గిరిజనులతో పాటు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఉపాధి కూలీగా మారి ఓట్లను రాబట్టే ప్రయత్నం చేశారు. కూలీలతో పాటు కొద్దిసేపు పనుల్లో నిమగ్నమై ఆకర్షించే ప్రయత్నం చేశారు.



ఉపాధి హామీ పనుల్లో కూలీ పనులు చేస్తున్న మర్రి జనార్ధన్‌రెడ్డి

### మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతులు లేకుండా...

# ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించవద్దు

- నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 09 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న జీ-01లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) ద్వారా ముందస్తు అనుమతులు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతులు లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్‌కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12,13వ తేదీల్లో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ గురువారం తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైన సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతుల కోసం ధరఖాస్తులు చేసుకొని ధృవీకరణ పొందాలని సూచించారు. లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ నెల 12,13 తేదీల్లో ప్రింట్ మీడియాలో ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురితం చేయాల్సిన వారు తప్పనిసరిగా జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న జీ-01లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ద్వారా ముందుస్తు అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశ పూరితమైన తప్పుదోవ పట్టించే ద్వేషపూరిత ప్రకటనలను ఎట్టి పరిస్థితుల్లోను అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.

# నిరుపేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

◆ ఆదివాసి గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ బెల్యానాయక్



మాట్లాడుతున్న రాష్ట్ర గిరిజన ఛైర్మన్

**కోయిల్‌కొండ,మే 09 ప్రభాతవార్త:** నిరుపేద ప్రజల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఆదివాసి గిరిజ కార్పొరేషన్ ఛైర్మన్ బెల్లానాయక్ అన్నారు. గురువార మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. రవిందర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. బిజెపి ప్రభుత్వం గిరిజనుల కోసం చట్టం చేయలేదన్నారు. గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా బిజెపి పార్టీ లబ్దిపొందడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్ర జరుగుతుందని ఆయన బిజెపిపై మండిపడ్డారు. సమన్యాయం అనే సిద్ధాంతానికి బిజెపి వ్యతిరేకంగా ప్రవర్తిస్తుందన్నారు. దేశంలో పేరు మోసిన పరిశ్రమలన్నింటిని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలోజిల్లా గిరిజఎస్టీసెల్ ఛైర్మన్‌లింగం నాయక్, మాజీ ఎంపిటిసి బండి యాదవ్‌కుమార్, ఆదివాసి గిరిజన జిల్లా ఉపాధ్యక్షులుఎం.రామునాయక్, వింజమూరు మాజీ సర్పంచ్ డి. రాజునాయక్, గంగానాయక్,మాజీ సర్పంచ్ రెడ్యానాయక్, అంకళ్ల ఎంపిటిసి వి.మహెందర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ పేట నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు రవినాయక్, విఠల్, లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

# పామాయిల్ తోటల సాగుపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖాధికారి లక్ష్మణ్

**లింగాల,మే 09 ప్రభాతవార్త:** వేసవిలో పామాయిల్ తోటలకు నీటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖాధికారి లక్ష్మణ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలోని రైతువేదికలో జిల్లా ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అచ్చంపేట డివిజన్ ఆధ్వర్యంలో రైతులకు పామాయిల్ తోటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖాధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలు అధిక దిగుబడులు సాధించడానికి సమృద్ధిగా సాగునీరు ఎంతో అవసరమని అన్నారు. వేసవిలో పామాయిల్ తోటల పెంపకానికి పుష్కలంగా నీరందించే బోరు బావుల దగ్గర సాగుచేయడం మేలని అన్నారు. మూడు సంవత్సరాలు పైబడిన చెట్లకు వర్షాకలంలో సుమారు 100,150 లీటర్లు, శీతాకాలంలో 160,170 లీటర్లు, వేసవి కాలంలో 215, 265 లీటర్లు నీటిని ప్రతి రోజు పామాయిల్ మొక్కలకు అందించాలన్నారు. వేసవిలో ఎండల తీవ్రతను, వడగాలులు బట్టి ప్రతిరోజు 300, 350 లీటర్ల నీటిని మొక్కలకు అందించడం మేలన్నారు. ఒక ఎకరానికి వరి సాగుకు వినియోగించే సాగునీరు, 3,4 ఎకరాల ఆయిల్ పామ్ తోటలకు సాగునీరు వినియోగించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి, ఆయిల్ పామ్ ఏరియా మేనేజర్ రాకేష్, ఎపిఓ శివానంద్, ఆయిల్ పామ్ క్లస్టర్ అధికారి దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

# నేడు నారాయణపేటకు ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి

**పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలకు హాజరు కానున్న నేతలు**

**పోలీసులకు సవాలుగా మారిన శాంతి భద్రతల విషయం**



**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 09 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రానికి దేశ ప్రధాని నరేంద్రమోడీతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో భాగంగా శుక్రవారం నారాయణపేటలో ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభ షెడ్యూల్ ఇప్పటికే ఖరారైంది. ఇదిలా ఉండగా సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కార్నర్ మీటింగ్ కూడా శుక్ర వారమే ఏర్పాటు చేయడం గమనార్హం. ఇద్దరు ప్రముఖులు ఒకేసారి జిల్లాకు రానున్న నేపథ్యంలో శాంతి భద్రతల విషయం పోలీసులకు సవాలుగా మారిందని చెప్పవచ్చు. ప్రధాని బహిరంగ సభ బిజెపి జాతీ య ఉపాధ్యక్షురాలు, మహ బూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె అరుణ సారథ్యంలో భారీ ఎత్తున ఏర్పా ట్లు చేశారు. అదేవిధంగా జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి సభ నిర్వహించేందుకు ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, నాయకులు శివకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తునఏర్పాట్లు చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఒకేరోజు గంట వ్యవధిలో సభలు జరగనుండడం విశేషం.

## పోలింగ్ కేంద్రం తనిఖీ

- ఏర్పాట్లపై ఆరా తీసిన సాధారణ ఎన్నికల పరిశీలకుడు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 9, ప్రభాతవార్త:** ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకుడు షెవాంగ్ గ్యాచో భూటియా గురువారం తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలోని పోలింగ్ కేంద్రం 81,82, ఏనుగొండలోని పోలింగ్ కేంద్రం 87,89లను ఆయన తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రంలో వసతులపై ఆరా తీశారు. ఎక్కడా ఇబ్బదులు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్రంలోని నీటి వసతి, నీడ, టాయిలెట్స్, ఫస్ట్ ఎయిడ్ మందులు, ఇతర ఏర్పాట్లు సరిగ్గా ఉన్నాయా లేదా విషయాన్ని సిబ్బది అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## మోడీ సభ ఏర్పాట్ల పరిశీలన

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 9, ప్రభాతవార్తః** నారాయణపేట జిల్లా కేంద్రానికి శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ రానున్నారు. జిల్లా కేంద్రంలోని నిర్వహించే భారీ బహిరంగ సభకు మోడీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. ఈమేరకు సభ ఏర్పాట్లను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి డీకే అరుణ పరిశీలించారు. నాయకులు, కార్యకర్తలు మోడీ అభిమానులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడారు. మోడీ సభను విజయవంతం చేయాలని కోరారు.నరేంద్ర మోడీ చూడడానికి గ్రామ గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి ప్రసంగం విని మోడీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీకే అరుణ

## పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 09 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంకు ఈనెల 13న జరగనున్న పోలింగ్ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి వెబెక్స్ ద్వారా ఈనెల 13న జరగనున్న పోలింగ్ సందర్భంగా ఏర్పాట్లపై ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఏఆర్ఓలు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తహసిల్దార్లతో సమీక్షించారు. పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలలో ఎటువంటి గ్యాప్ లేకుండా చూడాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం భవనంలో డోర్లు, కిటికీలు, కుర్చీలు, పోలింగ్ కేంద్రం బయట టెంట్, టాయిలెట్‌లు, రన్నింగ్ వాటర్, త్రాగు నీరు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఫర్నీచర్ వర్కింగ్ కండిషన్‌లో ఉండాలని అన్నారు. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నందున ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం టెంట్, త్రాగునీరు సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో లైటింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని అన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రంలో గ్యాప్‌లు ఉంటే తహసిల్దార్, ఏఆర్ఓలకు రిపోర్టు చేయాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో నూరుశాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నట్లు, పోలింగ్ కేంద్రంలో కెమెరాలు సరైన విధంగా ఏర్పాటు చేసేలా సెక్టార్ అధికారులు బాధ్యత చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మెడికల్ ఆఫీసర్, పారా మెడికల్ సిబ్బందితో ఫస్ట్ ఎయిడ్‌కు మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో 5మోడల్ పోలింగ్ కేంద్రాలు, మహిళలు నిర్వహించే 5 పోలింగ్ కేంద్రాలు, పిడబ్ల్యుడి నిర్వహించే పోలింగ్ కేంద్రం ఒకటి, యువత నిర్వహించే పోలింగ్ కేంద్రం ఒకటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి, పోలీస్, వెబ్‌కాస్టింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలని సంబంధిత నోడల్ అధికారిని ఆదేశించారు.సాక్ష్యం ఆప్‌లోదరఖాస్తు చేసుకున్న వారికి వృద్ధులకు, దివ్యాంగ ఓటర్లకు వీల్‌ఛైర్‌లు, సహాయకులు, రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని సంక్షేమశాఖ అధికారిణిని ఆదేశించారు.డిఆర్‌సి కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని, డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాల్లో జనరేటర్, వాటర్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్‌కు ముందురోజుసాయుధఎస్కార్ట్‌తో ఈవిఎం,పోలింగ్ మెటీరియల్ తరలించాలని, పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్‌కు తరలించి అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పాలమూరు యూనివర్సిటీ కౌంటింగ్ కేంద్రానికి జిపిఎస్‌అమర్చినవాహనాలతో సాయుధ బందోబస్తుతో తరలించాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘనలు లేకుండా చూడాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అగ్నిమాపక వాహనాలు, కౌంటింగ్ కేంద్రాల్లో కూడా సిద్ధంగా ఉంచాలని అగ్ని మాపక శాఖ అధికారిణి ఆదేశించారు. సమావేశంలో ఏఆర్ఓలు, నోడల్ అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై వివరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఆర్ఓ కెవివి రవిమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఖర్చులు వ్యయాల తనిఖీ

పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి



తనిఖీ చేస్తున్న వ్యయ పరిశీలకుడు

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 09 ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల వివరాలను మూడవ విడత తనిఖీలో భాగంగా, పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి తనిఖీ చేశారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని, రూమ్ నంబర్ 30లో అభ్యర్థుల ఖర్చుల వివరాలపై ఎన్నికల వ్యయ పరిశీలకులు, నోడల్ టీం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల, సహాయ వ్యయ అధికారులతో అభ్యర్థుల వ్యయ ఏజెంట్లు, బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ఎన్నికల వ్యయ చెల్లింపులు, ఓచర్లు, సంబంధిత ఏ,బి,సి వ్యయ రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు.

## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షునికి కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు సన్మానం



**లింగాల,మే 09 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఐదు గ్యారంటీల పత్రాన్ని ఇంటింటికి చేర్చడంలో జాతీయ స్థాయిలో, నేషనల్ యూత్ కాంగ్రెస్ డోర్ టు డోర్ ఓటిపి డాష్ బోర్డులో తెలంగాణను మొదటి స్థానంలో నిలిపి నల్లమల ప్రాంత ఖ్యాతిని పెంచడలో కీలక పాత్ర పోషించిన శ్రీనివాస్ రాథోడ్‌ను గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ యువతకు ప్రేరణ కలిగిస్తూ యూత్ కాంగ్రెస్ పటిష్టపరిచి కాంగ్రెస్ పార్టీలో యువతను భాగస్వామ్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచిన శ్రీనివాస్ రాథోడ్ అసెంబ్లీ అధ్యక్షునిగా ఎన్నిక కావడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో వెంకటయ్య,రాజు,బాలాజీ, లక్ష్మణ్ నాయక్, విజయలక్ష్మి, రమణ, శ్రీశైలం పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత: కేసు నమోదు

**చిన్నచింతకుంట,మే 09 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సంఘం ఎన్నికల కోడ్ అమల్లోకి తీసుకొచ్చింది అక్రమ మద్యం నగదుపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గురువారం ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామానికి చెందిన కావలి అంజన్న అక్రమంగా ఎనిమిది లీటర్ల మద్యం తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్. శేఖర్ తెలిపారు.

## ఆరు గ్యారంటీలతో ప్రజలను ఆగం చేసింది కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

సమయానికి రైతుబంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఇరవై నాలుగు గంటల విద్యుత్, త్రాగునీరు ప్రజలకు కావలసిన అన్ని అవసరాలను బిఆర్ఎస్ పార్టీ సమకూర్చిందన్నారు.

**ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు:** ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నోరు తెరిస్తే భూ కబ్జాలు భూకబ్జాలు అంటున్నారు. దమ్ముంటే ఎక్కడ భూకబ్జాలు జరిగాయో మీ ప్రభుత్వమే కదా నిరూపించు మేము ఆట మొదలు పెడితే నువ్వుఆగవ్ జాగ్రత్త అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు మాజీ ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డి. కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటిసి మోహన్‌నాయక్, వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి, ఎంపిటిసి అభిమన్యురెడ్డి, మాజీ ఎంపిపి నర్సింలు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, మాజీ సర్పంచ్‌ల సంఘం మండలఅధ్యక్షుడు కప్పేరి బచ్చిరెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, యూత్ వింగ్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారు: ఎక్సైజ్ శాఖ మంత్రి

**వెల్దండ, మే 09 ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న తెలంగాణ ప్రజల కళను తెలంగాణ ఇచ్చి సోనియమ్మ కళను నేరవేర్చారని, అట్టి సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు, బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో 8లక్షల కోట్ల లూటీ చేసిందని, అట్టి భర్తిని అనతి కాలంలోనే సీఎం రేవంత్‌రెడ్డి పూడ్చడంతోనే ప్రజా పాలన ప్రారంభమైందన్నారు. ప్రధాని మోడీ ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారన్నారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వకపోవడంతో పాటు హైదరాబాద్ అభివృద్ధికి ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు ఇందిర శోభన్, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు యెన్నం భూపతిరెడ్డి, పర్వత్‌రెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్, మట్ట వెంకటయ్యగౌడ్, జంగయ్యయాదవ్, రవీందర్‌రావు, వెంకట్‌రెడ్డి కృష్ణ ముదిరాజ్, రషీద్, హమీద్, ఎర్ర శ్రీను ముదిరాజ్, సమీర్ అహ్మెద్ షేక్, పుల్లయ్య, రమేష్, పోలే రాజు, తో పాటు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ వాళ్ళ మోసపూరిత మాటలను నమ్మకండి: మాజీ మంత్రి

**మహ్మదాబాద్,మే 09 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండల పరిధిలో నంచర్ల గేట్ పల్లవి ఆడిటోరియంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు చేసి, సమ్మెలు చేసి, కొట్లాడి బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ ద్వారా కెసిఆర్ ప్రభుత్వం పరిపాలించిఎంతో అభివృద్ధి చేశారు. దేశంలోనే తెలంగాణను అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని పరిపాలించే స్థాయికి మన తెలంగాణరాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లింది.కల్వకుంట్ల కెసిఆర్ ప్రభుత్వం అట్లాంటి ప్రభుత్వాన్ని మనం ఈ రోజు దూరం చేసుకుని ఎంతో బాధపడుతున్నాము. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీవారు 6 గ్యారంటీలు అని ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారు. ఇప్పటివరకు రైతులకు రైతుబంధు వేయలేదు, రుణమాఫీ చేస్తామని ఇప్పటివరకు రుణమాఫీ లేదు. డిసెంబర్‌లోనే రుణమాఫీ చేస్తామని మళ్లీ రైతులు వెళ్లిరెండు లక్షల రుణాలు తెచ్చుకోవాలని చెప్పి రైతులను అప్పుల పాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు ఆగస్టు 15 వరకు రుణమాఫీ ఖచ్చితంగా చేస్తామని దేవుళ్ళపై ఒట్టేసి చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి మాటలు నమ్మకండి, ఆగస్టులో పంచాయతీ ఎన్నికలని, జిల్లా పరిషత్ ఎన్నికలని అప్పుడు కూడా రుణమాఫీ చేయడు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున ప్రజలను మళ్లీ మభ్యపెట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుంది. కాబట్టి వారి మాటలు నమ్మి మరోసారి మోసపోకండి. కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, మాజీ శాసన మండల ఛైర్మన్ స్వామిగౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొప్పుల అనిల్‌రెడ్డి, జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి మాధవి, మాజీ ఎంపిపి అనురాధ, మాజీ జడ్పీటిసి లక్ష్మి,మండల అధ్యక్షుడు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలి : రాణి



మాట్లాడుతున్న రాణి

**పెద్దేముల్, మే 9, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని అంగన్‌వాడి సూపర్‌వైజర్ రాణి అన్నారు. గురువారం గోపాల్‌పూర్ అంగన్‌వాడి కేంద్రంలో ఓటు హక్కుపై దివ్యాంగులకు, వయోవృద్ధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాణి మాట్లాడుతూ ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, భాధ్యత గల పౌరునిగా ప్రతి ఒక్కరు ఓటు వేయాలని సూచించారు. కులం, మతం, జాతి భేదం లేకుండా ఓటు హక్కును కచ్చితంగా 100 శాతం వినియోగించుకోవాలని అన్నారు. అంగన్‌వాడి టీచర్లు లలిత, లక్ష్మి, రేణుక, సీసీ నర్సమ్మ, కార్యదర్శి, కారోబార్ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## ఆటల్లో గెలుపు ఓటములు సహజం :ఎమ్మెల్యే

**పూడూరు, మే 9, ప్రభాతవార్త :** ఆటలపోటీలలో ఓటమీ, గెలుపు సహజం,ఓడినవారు నిరాశకు గురికాకూడదని, నేటి ఓటమి రేపటి గెలుపునకు నాందిగా భావించాలని పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నెలరోజులుగా పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడలో తిర్మలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో విజేగా నిలిచిన తాండూరు జట్టుకు రూ.70వేలు,ద్వితీయ స్థానం పొందిన మన్నెగూడ జట్టుకు రూ.30వేల నగదుతోపాటు మెమెంటోలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాలనుండే యువత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిద్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు.ఆటల్లో చురుకుగా పాల్గొనేవా రికి శారీరక దారూఢ్యంతోపాటు మానసికోల్లాంగా ఉండే అవకా శం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, పి.రఘునాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పెంట య్య, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్, నాయకులు అజీంపటేల్ పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపల్ ఛైర్మన్ నర్సింహారెడ్డిపై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణం

**మేడ్చల్, మే 9, ప్రభాత్తవార్త :** మేడ్చల్ మున్సిపల్ ఛైర్మన్ దీపికా నర్సింహారెడ్డిపై 16 మంది మున్సి పల్ కౌన్సిలర్లు మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ రమేష్, కౌన్సిలర్లు మానస శ్రావన్ కుమార్, సరితా మల్లేష్ గౌడ్, దేవరాజ్, స్వామియాదవ్, మణికంఠ గౌడ్, సాయికుమార్, నాగరాజు, శివకుమార్, సుహాసిని, ప్రియాంక మధూకర్ యాదవ్, హరికృష్ణ యాదవ్, భవాని రాఘవేందర్ గౌడ్, కృష్ణవేణి రవీందర్‌రెడ్డి, మాధవి నరేందర్, కౌడె మహేష్‌లు అవిశ్వాస తీర్మాణాన్ని అందజేశారు.



అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టిన మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు



రైతులతో మాట్లాడుతున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు

## పశువుల రక్షణకు కంచె వేసుకోవాలి

### ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు

**చేర్యాల (దూల్మిట్ట), మే 9,ప్రభాతవార్త :** దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో లేగదూడపై గుర్తు తెలియని జంతువు మంగళవారం రాత్రి దాడి చేయడంతో బుధవారం మృతి చెందింది. గురువారం విషయం తెలుసుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఘటన స్థలానికి చేరుకుని రైతు జ్ఞానమైన శ్రీనివాస్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం దాడి చేసిన జంతువు ఆనవాళ్లను సేకరిస్తున్నట్లు ఫారెస్ట్ ఆఫీసర్ తెలిపారు. రైతులు పశువులను వ్యవసాయ బావుల వద్ద కాకుండా ఇంటి వద్ద కట్టేసి ఉంచుకోవాలని, లేని సందర్భంలో వాటికి రక్షణగా కంచె, గుడిసెలాంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రాంతం అంతా అటవి ప్రాంతం కాదని కొన్ని సందర్భాల్లో జంతువులు దారి తప్పి వస్తుంటాయనీ, పశువులను కాపాడుకోవడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



జొన్నల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, మే 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జొన్నల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి జొన్నలు తెచ్చే రైతుల నుంచి వెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులను ఎమ్మెల్యే కేంద్రం పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు వినోద్‌పాటిల్, శ్రీకాంత్‌రెడ్డి, కేంద్రం అధికారి స్వప్న, రైతులు పాల్గొన్నారు.

## స్వామివారికి పట్నాలు వేసి మొక్కులు చెల్లింపు



స్వామి వారికి పట్నం వేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, మే 9, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామిని భువనగిరి బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ గురువారం స్వామి వారిని దర్శించుకొని పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అయన వెంట జడ్పీటిసి సిద్దప్ప, ప్రజాప్రతినిధులు, నాయకులు ఎర్రుపల మహేష్, కొండ శ్రీధర్, నర్సింలుగౌడ్, గొల్లపల్లి కిష్టయ్య, మెరుగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌కు ఘన స్వాగతం



మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు బస్సు నుండి అభివాదం చేస్తున్న దృశ్యం

**కొండపాక, మే 9, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ కరీంనగర్‌లో రోడు షోకు గురువారం హైదరాబాద్ నుండి కరీంనగర్ వెళ్తుండగా రాజీవ్ రహదారిపై కుకునూరుపల్లి, దుద్దెడ గ్రామాల్లో కార్యకర్తలు కెసిఆర్ కాన్వాయ్‌కి ఘనస్వాగతం పలికారు. కేసీఆర్ కార్యకర్తలకు బస్సులో నుండే అభివాదం చేశారు. రోడ్డుకు ఇరువైపుల కార్యకర్తలు నిలబడి జై కేసీఆర్, జైతెలంగాణ అంటూ నివాదాలు చేశారు. కార్యకర్తలు వివిధ గ్రామల నుండి కేసీఆర్‌కు స్వాగతం పలకడానికి తరలి వచ్చి హారతి పట్టారు. కార్యకర్తలు అధికసంఖ్యలో తరలిరావడంతో రాజీవ్ రహదారి గులాభిమయమైపోయింది. కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షాబాద్‌లో నేలరాలిన మామిడిపండ్లు

**షాబాద్, మే 9, ప్రభాతవార్త :** మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో మామిడితోటల్లో మామిడి కాయలు, పండ్లు రాలి పడదంతో రైతులు తీవ్రంగా నష్టపోయామని అన్నారు. వ్యవసాయ అధికారులు మామిడి తోటలను పరిశీలించి పంటను అంచన వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మండల రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

వర్షానికి చేతికొచ్చిన వరిధాన్యం నెలపాలయింది. వేసవిలో ఎండ తీవ్రతకు నీటిమట్టం తగ్గిన చుక్క చుక్క నీరుపెట్టి పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటే ఈదురుగాలితో కూడిన వర్షం పంటలను నేలపాలు చేసింది. దీంతో పెట్టిన పెట్టుబడులు రాక నష్టపోయే అవకాశం ఉంది. ప్రభుత్వం పంట నష్ట పోయిన రైతులను ఆదుకుని వారికి నష్టపరిహారం చెల్లించాలి.

# ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియపై జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి నారాయణరెడ్డి



ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** పార్లమెంటరీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి నారాయణ రెడ్డి తెలిపారు.బుధవారం చేవెళ్ల ప్రాంతంలో ఉన్న బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలో చేవెళ్ల పార్లమెంటరీ లెక్కింపు కేంద్రంలో బుధవారం ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా ,ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్లా,పోలీస్ పరిశీలకులు కాలు రామ్ రావత్,పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి,చేవెళ్ల పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి శశాంక, వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది.అనంతరం చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలు పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని చేవెళ్ల ప్రాంతంలోని బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి,పరిగి,తాండూరు నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను ,సిలింగ్ గదులను,సిసి కెమెరాల పనితీరును వారు నిశితంగా పరిశీలించారు.పరిగి, వికారాబాద్ నియోజవర్గాల ఓట్ల లెక్కింపును బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలోని రెండవ అంతస్తులో అదేవిధంగా తాండూరు నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపును మూడవ అంతస్తులో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కౌంటింగ్ కేంద్రాలను వెళ్లేదారిని స్పష్టంగా తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ఎన్నికల సామాగ్రి ఎక్కువగా ఉన్నందున పైన ఉన్న అంతస్తులోకి సామాగ్రిని చేర్చవలసి ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని యువ కూలీలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.వివిప్యాట్‌లు,బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను పోలింగ్ కేంద్రాల వారిగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా అమర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు.వాహనాల పార్కింగ్ నిమిత్తం స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు.కౌంటింగ్ కేంద్రాల సందర్శనలో పరిగి తహసీల్దార్ ఆనందరావు,చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య,పరిశీలకుల లైసెన్ అధికారి శంకర్ నాయక్,రెవెన్యూ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అధికారుల తప్పిదం.. ఓటర్లకు తప్పని తిప్పలు

### ఎన్నికల నియమావళికి తిలోదకాలు
### ఒక గ్రామం ఓట్లు మరో గ్రామంలో ఇరకాటం
### పట్టించుకోని అధికారులు



తహసీల్దార్ కార్యాలయం జిల్లెడు చౌదరిగూడ

**జిల్లెడు చౌదరిగూడ, మే 9,(ప్రభాతవార్త):** అధికారులు చేసిన తప్పిదాలకు ఓటర్లకు కొత్త ఇబ్బందులు తప్పడం లేదు. ఎన్నికల కమిషన్ ఎంతోప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకుని ఓటర్లను అనేక విదాలుగా చైతన్యపరిచేందుకు ప్రయత్నం చేస్తుంది. ఓటరు శాతం పెంచేందుకు అనేక విధాలుగా కృషి చేస్తుంది. కాని కొంత మంది కింది స్థాయి అధికారుల నిర్లక్షం వల్లన ఎన్నికల కమిషన్ నిబంధనలకు తూట్లు పడుతున్నారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలకుండ చూసేందుకు నూతన బూత్‌లను ఏర్పాటు చేశారు. కాని నిర్వాహన సరిగ్గా లేకపోవడం వల్లన తప్పుల తడకగ మారింది నూతన బూతుల ఎంపిక. మండలంలోని ఆయా గ్రామాలలో నూతనంగ పది బూతు లను ఏర్పాటు చేశారు. ఇందులో గాలిగూడ నుంచి నంద్యాతాండకు నూతనంగ ఏర్పాటు చేసిన బూత్‌లో దాదాపు 300మంది గాలిగూడ ఓటర్లు నంద్యా తాండాకు మారారు. దీంతో ఓటర్లకు కొత్త సమస్య తలెత్తింది, కొత్త బూతు ఏర్పాటు చేయడం వల్లన వేరే చోటుకు వెల్లి ఓటు వేయాల్సిన పరిస్థితి నెలకొందని ఓటర్లు వాపోతున్నారు. అలాగె జాకారం నుంచి వాచ్యాతాండ, ఇంద్రానగర్ నుంచి తూంపల్లి. తుమ్మలపల్లి నుంచి లచ్చంపేట, చౌదరిగూడ నుంచి జిల్లెడు, పద్మారం నుంచి ఎల్కగూడ గ్రామాలకు ఓటర్లను అధికారులు మార్చారు. దీని వల్లన ఓటరు నమోదు శాతం తగ్గిపోయే అవకాశం ఉందని మండల వాసులు అంటున్నారు. ఎన్నికల కమిషన్ ఓటరు నమోదు శాతాన్ని పెంచేం దుకు ప్రయత్నం చేస్తుంటే అధికారులు మాత్రం ఓటరు నమోదు శాతం తగ్గే విధంగా విధులు నిర్వహిస్తున్నారు. ఏది ఏమైన ఈ ఎన్నికలలో ఆయా గ్రామాల్లో గల ఓటర్లకు ఇబ్బం దులు తప్పడం లేదని మండల ప్రజలు వాపోతు న్నారు.

బూత్ ఏర్పాటులో జరిగిన తప్పిదాలపై తహసీల్దారు జగదీశ్వర్‌ను వివరణ కోరగా నిజానికి తప్పిదాలు జరిగాయి కాని ఓటర్లను ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి తీసుకువెల్లేందుకు వాహనాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎంఎస్ ప్రియాంక శుక్లా



ఎన్నికల నోడల్ అధికారులను, పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల సాదరణ పరిశీలకులు ఎంఎస్ ప్రియాంక శుక్లా,పాల్గొన్న ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 9, ప్రభాతవార్త** మల్కాజ్‌గిరి పార్లమెంట్ (లోకసభ) నియోజకవర్గ ఎన్నికలు ప్రశాంతంగ జరిగేలా ఎన్నికల నోడల్ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో ఉంటూ కేటాయించిన విధులు సక్రమంగ బాధ్యతా యుతంగ నిర్వహించాలని మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల సాదారణ పరిశీలకురాలు డాక్టర్ ప్రియాంక శుక్లా స్పష్టం చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో జరిగిన సమావేశంలో పోలీసు పరిశీలకులు డాక్టర్ రామేశ్వర్‌సింగ్, వ్యయ పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, పోలీసు అధికారులు, ఏఆర్‌ఓలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు. జిల్లా ఎన్నికల సాదారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికలు 72గంటల కంటే ముందు పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు, ఎన్నికలు స్వేచ్ఛా వాతావరణంలో శాంతియుతంగ నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, వివిఎస్‌టి, అకౌంటింగ్ టీమ్, ఎంఎంసి ఎక్స్‌పెజ్ సభ్యులు సమర్దవంతంగ బాధ్యతలు నిర్వహించాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ రూట్‌లలో ఎన్నికల నిర్వాహణ సామాగ్రిని సంబంధిత సెక్టోరియల్ అధికారులు, ప్రిసైండింగ్ అధికారులు, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగ మెటీరియల్ పంపిణీ చేయాలన్నారు. ప్రతిపోలింగ్ కేంద్రంలో సిసి టీవి ఏర్పాటు చేయాలన్నారు. బిఎల్‌ఓలు ఓటరు స్లిప్పులను 100శాతం పంపిణీ చేసేలా చూడాలన్నారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. చల్లటి త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 108అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు, కుర్చీలు, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, వీల్‌చైర్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. 100మీటర్ల దూరం లైన్‌మార్క్స్ ఉండాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 5గంటలకు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. సెల్‌ఫోన్లు అనుమతించటం జరగదన్నారు. పోలీసు పరిశీలకులు రామేశ్వర్‌సింగ్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపులో పెట్టే బాధ్యత పోలీస్ యంత్రాంగంది అని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వ్యయపరిశీలకులు మనోజ్ అలాయిస్ లక్రా మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగ మద్యం, నగదు తరలించే విషయంపై అధికారులు దృష్టి కేంద్రీకరించాలన్నారు. దీనిలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్, జోనల్ కమిషనర్ అభిలాష్, అభినవ్, డిసిపి నిఖిత పంత్, డిసిపి పద్మ, అదనపు కలెక్టర్‌లు అభిషేక్ ఆగస్త్య, విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఏఆర్‌ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులను అభినందించిన డిసిపి, ఏసిపి



కడ్తాల్ పోలీసులను అభినందిస్తున్న డిసిపి నారాయణరెడ్డి, ఏసిపి రంగస్వామి

**కడ్తాల్, మే 9 ప్రభాతవార్త :** మండల పరిధిలో మక్తమాదారం గ్రామ శివారులో గత నెల 29న రాత్రి సమయంలో ఒక వెంచర్‌లో గుర్తు పట్టలేని విధంగా కాలిపోయిన మృతుడి ఆచూకీ విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో కడ్తాల్ సిబ్బంది అత్యంత వేగవంతంగా సాంకేతిక ఆధారాలతో నేరస్తులను పట్టుకుని జైలుకు పంపిన విషయంలో గురువారం శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి,షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి, కడ్తాల్ ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్, సబ్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్‌రెడ్డిని, కడ్తాల్ పోలీస్ సిబ్బందిని పోలీస్ స్టేషన్‌లో అవార్డులతో సత్కరించి అభినందించారు. శంషాబాద్ డిసిపి, షాద్‌నగర్ ఏసిపి ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్, ఎస్సై వరప్రసాద్, కడ్తాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీమోర్చా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా శేఖర్

**కడ్తాల్,మే 9 ప్రభాతవార్త :** నూతన రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కమిటి ఎన్నిక సందర్భంగా పార్టీకి చేస్తున్న నిస్వార్థ సేవను గుర్తించి కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామానికి చెందిన ఈర్లపల్లి శేఖర్‌ను రంగారెడ్డి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు నియమించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టా త్మకమైన బాధ్యతలు నియమించిన అందుకు చాలా సంతోషకరం. పార్టీకి సేవ చేసే అదృష్టం కల్పించిన మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారికి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్ఞా నేశ్వర్‌కు, పార్టీ పెద్దల కు కృతజ్ఞతలు తెలిపారు. నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ పార్టీ ప్రతిష్టకు, అభివృద్ధికి, గెలుపుకు నిరం తరం కృషి చేస్తానని వారన్నారు.



జన జాతర సభకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

## జన జాతర సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**కొల్చారం, మే 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో నిర్వహిస్తున్న జన జాతర సభకు వేలాదిగా పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ముందుగా బస్టాండ్ కూడలిలో పెద్దఎత్తున టపాసులు కాల్చి భారీ కాన్వాయితో మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో బహిరంగ సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ జన జాతరసభకు రాహుల్ గాంధీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవన్నగారి శేఖర్, పోతిరెడ్డిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### గుమ్మడిదల మండలం నుంచి...





రాహుల్‌గాంధీ బహిరంగ సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**గుమ్మడిదల, మే 9 ప్రభాతవార్త:** మండలంలోని అన్నారం, దోమడుగు, బొంతపల్లి,వీరన్నగూడెం, గుమ్మడిదల, మంబాపూర్, నల్లవల్లి, కొత్తపల్లి, నాగిరెడ్డిగూడెం, అనంతారం, కానుకుంట, రాంరెడ్డిబాయి తదితర గ్రామాల నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీశ్రేణులు, మహిళలు పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో జరగనున్న రాహుల్ గాంధీ భారీ బహిరంగసభకు గురువారం బయలుదేరి వెళ్లారు.

## రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ లీగల్ కన్వీనర్‌గా ప్రముఖ న్యాయవాది బర్మా చక్రపాణి

**మేడ్చల్, మే 9, ప్రభాత్తవార్త :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి లీగల్ సెల్ కన్వీనర్‌గా ప్రముఖ న్యాయవాది బర్మా చక్ర పాణి నియమితులయ్యారు. ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ పదవిని కట్టబెడుతున్నట్లు లీగల్ సెల్ ఛైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేస్తూ నియామక పత్రా న్ని అంద జేశారు. ఈ సందర్భంగా బర్మా చక్రపాణి మాట్లా డుతూ తనపై ఎంతో నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను వమ్ముచేయ కుండా నెరవేరుస్తాని అన్నారు.

తనకు ఈ పదవిని అప్పజెప్పిన కాంగ్రెస్ అధినేత్రలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఊఐ సిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, టిపిసిసి అధ్యక్షు డు, సీఎం రేవంత్‌రెడ్డి, లీగల్‌సెల్ రాష్ట్ర ఛైర్మన్ పొన్నం అశోక్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు చివరి రోజు

### సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకోవాలి
### మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 9, ప్రభాతవార్త** ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఈ నెల 10వ తేదీ (శుక్రవారం) చివరి రోజు అని సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకోవాలని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ సూచించారు. మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ పరిధిలో ఉన్న ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునే ప్రక్రియ కొనసాగు తుందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు మే 10వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశానిన బ్యాలెట్ ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారి కోరారు.

## ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులదే కీలక పాత్ర

### అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్

**కొడంగల్,మే 9ప్రభాతవార్త** పార్లమెంట్ ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులదే కీలక పాత్ర అని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. గురువారం స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గ స్దాయి సెక్టోరియల్ అధికారులతో ఏర్పాటు చేసిన శిక్షణలో మాట్లా డారు. పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. పోలింగ్ తేదిన తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.సమావేశంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్, తహ శీల్దార్ విజయ్‌కుమార్‌తోపాటు సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

## పోటీలో ఉన్న అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో ఆరు సింబల్స్ లోడింగ్ పూర్తి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 9, ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరి ఎంపి స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నియమ, నిబం ధనల ప్రకారం ఆరు సింబల్స్ లోడింగ్ యూనిట్లను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచటం జరిగిందని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగ ఆరు సింబల్స్‌ను యూనిట్స్‌లో లోడింగ్ చేయటం జరిగిందన్నారు. ఆ తరువాత వాఇని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చటం జరిగిం దని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు, పోటీలో ఉన్న అభ్యర్థుల ఏజెంట్లు, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.